# అసలైన అదృష్టవంతుడు

-యలమర్తి అనూరాధ

ఆకాశంలో మేఘాల భవనాల వెనక నక్షత్రాలు చంద్రునితో దోబూచులాడుతున్న సమయంలో 'చిద్విలాసం' చిద్విలాసంగా ఆ వింతను చూస్తూ తనలో తనే నవ్వుకుంటున్నాడు. తన బానెడు పొట్ట క్రింద దాక్కుంటే ఆకాశం కంటే 'సేఫ్'గా ఉంటారు కదా ఈ పిచ్చినక్షత్రాలు అన్న యోచనే అతని నవ్వుకు కారణం.

ఇంతలో 'తాయారు' తాంబూలంతో అక్కడికి వచ్చింది. సన్నగా, రివటలా ఉండే ఆమె అతని ముందు బలాదూరే! చూపులకు అలా ఉన్నా మాటల్లో మాత్రం దిట్టే. ఆయన బట్ట బుర్ర మీద పాముతూ "ఈ భూమి ఏమిటి ఇంత చల్లగా ఉంది. ఎప్పుడూ హాట్ హాట్ ఆలోచనలతో దోశెలు వేసుకోవటానికి అనువుగా ఉండేదిగా".

భార్యామణి చమత్కారాన్ని తాంబూలంతో పాటూ అందిపుచ్చుకుని "ఏమిటోనే! నీ చూపు పడి అలా చల్లబడిపోయింది'' అన్నాడు.

"వెటకారమా!'' సాగదీస్తూ అంది తాయారు.

"అమ్మో! నీతో వెటకారాలాడతానా? అలా చేస్తే తారులో కాలుపెట్టినట్లయిపోదూ!''

"అదుగో మళ్లీ అవే మాటలు. అవునూ. ఈరోజు ఏం ఘనకార్యం చెయ్యబోతున్నారు?''

"పిచ్చిముఖమా? ఎవరికీ తెలియని రహస్యాన్ని నీకు తెలిసి కూడా తెలియనట్లు మాట్లాడతావేం? గప్‌చిప్ సాంబారు బుడ్డీ. భవిష్యత్తు వెండి తెర మీద చూడండి''

'నిజమే. అప్పటి పరమానంద శిష్యుల అంశ ఏదో కొద్దిగా ఈయనకు పాకినట్లుంది. అమాయకత్వంతో ఏ చెత్త పని చేసినా అది ఎదుటివారికి ఉపకారమయిపోతోంది. దానితో అభినందన దండాలు ఎడాపెడా పడిపోతాయి. ఇంకా నయం అది రివర్స్ అయితే' ఒక్కసారి ఊహించుకుంది మనసులో తాయారు.

చిద్విలాసం మెడలో చెప్పుల దండలు, తలపైన అతుక్కున్న టమోటాలు, బుగ్గలపైనుంచీ కారుతున్న గుడ్లసొన. ఆ రూపం కళ్ళముందు కనిపించగానే పడీ పడీ నవ్వసాగింది.

తనమీదే ఆ జోకులు అని పసిగట్టిన అతను ఉడుకుమోత్తనంతో "ఎక్కువగా నవ్వకు గాలి వీస్తే కొట్టుకుపోగలవు'' అనేసాడు.

"ఏం ఫరవాలేదు. మీ బొజ్జకింద కాస్త తలదాచుకున్నానంటే ఎంతటివాడయినా ఓటమితో వెనుతిరగాల్సిందే'' అంది.

'అబ్బా! గట్టిదెబ్బే కొట్టేసింది. దీన్ని మాటల్లో ఎప్పుడు ఓడిస్తానో? ఆరోజు ఈ జన్మకి ఏడ్చిందో లేదో?' మనసులోనే మధనపడ్డాడు.

ఈలోపు ఇంట్లో చప్పుడయింది.

"ఏమిటండీ? మనిద్దరం ఇక్కడుంటే ఇంట్లో ఆ శబ్దాలు?'' అంది ఆశ్చర్యంగా.

"ఆ! పిల్లి అయి ఉంటుందిలే. నాలా పనీ పాటా లేనిదిగా ఇంట్లోదూరి ఏదో చేస్తోంది.''

"దొడ్డి తలుపు మీరు వేస్తానన్నారు. వేసారా? లేదా? వేసేసి ఉంటే హాయిగా పడుకోవచ్చు. ముందువైపు నేను తాళం వేసాను. అసలే దొంగల బెడద ఎక్కువగా ఉంది'' అంది ఆవలిస్తూ.

"తాయారూ! నా మీద నీకు ఎప్పుడూ అనుమానమే! వేసానులేవే! హాయిగా నిద్రపో'' అని కళ్ళు మూసుకున్నట్లు నటించాడు.

నిజంగా వేసానా లేదా అని సంశయం వెంటాడింది.

కాస్త అది నిద్రపోతే తాళాలు తీసుకొని వెళ్ళి చూసిరావచ్చు. ఆ గుత్తి ఎప్పుడూ బొడ్లోనే దోపుకుంటుంది.

ఇది ఇంతలో నిద్రపోయేరకం కాదు అని నిశ్చయించుకొని పెరటివైపు చూసి వద్దామని బయలుదేరాడు.

లేవగానే మంచం కిర్రుమంది.

"ఏమిటీ చేస్తున్నారు?'' అందావిడ.

"ఏమీలేదే! 'పాసు'కెళదామని. నీ దారిన నువ్వు పడుకో. నా సంగతి నీకెందుకు?''

"మీ సంగతి నాకుకాక ఎవరికి కావాలి. ఎలాగో తగలడండి'' అటు ఒత్తిగిలి పడుకుంది.

'అమ్మయ్య!' అని జారుకున్నాడు ఆయన.

వెనుకనుంచీ తలుపు తోయగానే అది తెరుచుకుంది. వేసి ఉంటుందని ఊహించాడేమో దభాలున క్రిందపడ్డాడు. మళ్ళీ ఆ శబ్దానికి ఎక్కడ లేస్తుందో, ఏమి చివాట్లేస్తుందో అనుకుంటూ అతి కష్టంమీద లేచి, గబుక్కున బయటికి వచ్చి గొళ్ళెం పెట్టాడు బయట.

ఇంతలో పోలీస్‌విజల్స్ వినిపించాయి. భయంతో బిక్కచచ్చిపోయాడు. బయటకు రాలేక అక్కడే తలుపునకు అనుకొన్నాడు. కాసేపటిలో యస్.ఐ., ఇద్దరు కానిస్టేబుల్స్ వచ్చారు.

చిద్విలాసాన్ని చూసి "ఇక్కడేం చేస్తున్నావ్?'' అని గద్దించారు.

"మ...మ...మరి'' అని సణిగేలోపలే -

"వాడు ఈ ఇంట్లోనే దూరి ఉంటాడు. పదండి లోపలకు'' అని గడియ తీసుకొని అందరూ లోపలికి ఒకసారి జొరబడ్డారు.

అటక మీద నక్కి కూర్చున్న వాడ్ని చేతులు విరిచికట్టి మరీ బంధించారు.

బయటకు వచ్చిన యస్.ఐ "ఏమిటో అనుకున్నాను చిద్విలాసంగారూ! భయం నటిస్తూ భలే గజదొంగను పట్టించారే! రేపే పెద్ద సభ ఏర్పాటు చేసి మీకు మా పోలీసులంతా కలిసి సన్మానం చేస్తాం. కీప్ ఇట్ అప్'' అని వెళ్ళిపోయారు.

ఆ హడావిడికి అప్పుడే అక్కడికి వచ్చిన తాయారు ఆయన అన్న మాటలు విని ఈరోజు ఈయన నిర్వాకం ఇదన్నమాట. వాళ్ళు సమయా

నికి రాకపోతే నగ, నట్రా, ఇంకా లేదంటే తమ ప్రాణాలు కూడా వాడి చేతుల్లో 'హుష్‌కాకి' అయిపోయేవే కదా! గొళ్ళెం పెట్టానన్న మాట అబద్ధమన్న మాట. ఛ! ఛ! ఏం మనిషివి అని అనబోయే లోపే-

"క్షమించవే తయారూ! వేసానో, లేదో చూద్దామనే వచ్చానే! ఈ లోపే ఇదంతా జరిగిపోయింది''

"ఎప్పుడూ చేసే నిర్వాకమేగా. ఏదో భగవంతుడి దయ మన ప్రక్కన ఉండబట్టి'' అని ఊరుకుంది పులిలా మీద పడదామనుకొంది. చిద్విలాసం గ్రహబలం బాగుంది కాబట్టే ఆవిడ పిల్లిలా మారిపోయింది.

ఇంకా అసలు సంగతి వారికి తెలియదు. ఆ గజదొంగను పట్టిచ్చిన వారికి పాతికవేలు బహుమతి అని ఇంతకుముందే ప్రభుత్వం ప్రకటించింది.

తంతే బూరెల బుట్టలో పడటం అంటే ఇదే!


★★★

పోలీసులు 'రేపే' అంటే 'నెల' అని అర్థమయింది నెల తర్వాత- ఆ రోజు సభ ఏర్పాటు చేసారు. కారు పంపుతామన్నారు. అది సమయానికి రాలేదు.

మరిచిపోయి ఉంటారు. నడిచి వెళ్ళిపోదాం పద అని కంగారుపెట్టాడు.

"ఉండండి'' అని ఆవిడ మొత్తుకుంటున్నా వినలేదు. బయలుదేరినవాడు బయటపడకుండా "తాయారూ! ఒక అరటిపండు తినాలనిపిస్తోందే!'' అంటూ సమాధానం వచ్చేలోపే తీసుకోవటం, తినటం, ఆ తొక్కను నాలు గడుగులు వెనక్కి విసరటం జరిగిపోయింది.


ఇంటికి తాళం వేసి ఇటుతిరిగిన ఆమెకు కోపిష్ఠి కనకాంబరం ఆ తొక్క మీద పడి కాలుజారటం కనిపించింది.



ఇంకేముంది ఈయన పని అయిపోయింది అనుకుంటూ ప్రక్కకు వెళ్ళి గోడ వెనుక నక్కింది. 'ఏ మూలో పడెయ్యవయ్యా మగడా అంటే ఎప్పుడూ వెనక్కి విసురుతాడు. అది తెలిసీ తీసి ఇస్తేపోయేదిగా. సభకు వెళ్ళే మూడ్ అంతా పోతుంది' అనుకొనేంతలో ఆయన లేచి "పోయింది, పోయింది ఇట్స్ గాన్'' అంటూ చిందులు వేసాడు.


ముందువెళ్తున్న చిద్విలాసాన్ని ఆపి చేతులు పట్టుకొని సంతోషంగా ఊపేసాడు. విషయం తెలియని అతను తెల్లముఖం వేసాడు.

"చిద్విలాసం! నీ మేలు ఈ జన్మలో మరిచిపోనయ్యా. పది సంవత్సరాల నుంచీ నడుమునొప్పి అని తిరగని నగరం లేదు. చూపించని డాక్టరు లేడు. నువ్వేసిన ఒక్క అరటితొక్క నా నడుమునొప్పిని మాయం చేసిందోయ్! ఏదో ఒకటి ఇచ్చి నీ ఋణం తీర్చుకోవాలోయ్. ఏమివ్వాలో ఆలోచిస్తా!'' అంటూ ఆయన ముందుకు వెళ్ళటంతో అప్పుడు బయటికి వచ్చింది తాయారు 'అమ్మయ్య' అనుకుంటూ.



## నో ప్రాబ్లమ్

'గజినీ' హిందీ వెర్షన్‌లో ఆమీర్‌ఖాన్‌తో నటిస్తున్న అశిన్ 'ఢిల్లీ 6' అనే సినిమాలో కూడా నటిస్తోంది. ఈ రెండు చిత్రాలే కాక తెలుగులో సంచలనం సృష్టించిన 'పోకిరి' హిందీ వెర్షన్‌లో హీరోయిన్‌గా సెలక్ట్ అయినందువల్ల అశిన్ తన నివాసాన్ని ముంబాయ్‌కి మార్చిందిట. "నేనెక్కడ వున్నా, ఏ భాషలో నటించినా నాకేం ఇబ్బందిగా అనిపించదు'' అని కూల్‌గా చెబుతోంది అశిన్.




అప్పటికి తెప్పరిల్లిన అతను తాయారుకు విషయం వివరించాడు. "మీ అదృష్టం బంగారం గానూ'' అని నడిరోడ్డు అని చూడకుండా అతన్ని ముఖాన్ని మురిపెంగా, సవరదీసి ఆ చేతులను ముద్దాడింది మరీ డైరెక్ట్‌గా ముద్దు పెట్టుకుంటే బాగోదేమోనని.

ఆమె చర్యకి సంబరపడిపోతూ నడవసాగాడాయన.

ఇంతలో భార్య "ఏమండీ!'' అని కెవ్వున కేక వేసినా ఆగకుండా అడుగు ముందుకు వేసాడు. అంతే జారి పడ్డాడు. గేది పేడ అయినా తెల్లటి లాల్చీ నిండా డిజైనులా అలుముకుంది. ఒక చెయ్యి పేడలో ఇరుక్కుంది అస హ్యాంగా. ఎలాగయితేనేం భార్య తిట్ల దండకం నోటితో, ఆసరా చేతితో ఇస్తే లేచి నిలబడ్డాడు. తీరా చూస్తే చేతిలో ఏదో బుల్లి వస్తువు నిగనిగా మెరుస్తూ.

"తాయారూ! ఏమిటి ఇది? చూడు, బంగారంలా ఉంది''

"పదండి. ఆ పంపు దగ్గర కడిగి చూద్దాం'' అందావిడ.

అది వెంకటేశ్వరస్వామి ఉంగరం.

ఆ వీధిలోనే ఉండే వీరేశంది. తరతరాలనుంచీ వస్తున్న ఆ ఉంగరం పోయిందని, తనకీ, తన ఇంటికి అరిష్టం దాపురించిందని గత మూడు నెలలుగా మంచం ఎక్కాడు. అప్పుడుపోయిన ఆ ఉంగరం ఇప్పుడు ఇలా దొరకటం ఏమిటి విచిత్రంగా అనుకొని వాళ్ళింటికి వెళ్ళి ఆ దంపతులిద్దరూ ఆ ఉంగరాన్ని అప్పచెప్పారు.

ఇక వీరేశం ఆనందానికి అంతే లేదు. మీ ఇద్దరికీ బంగారంతో తులాభారం వేసి ఎంత వస్తే అంత ఇచ్చేస్తానోయ్ అని మాటిచ్చేసాడు.

"ఇంటికి వెళ్ళి బట్టలు మార్చుకు వద్దురుగానీ'' అంటూ బయటకు వచ్చిన దంపతులను దొంగలను పట్టుకెళ్ళినట్లే హడావిడిగా వచ్చి జీపు ఎక్కించారు పోలీసులు. వారిగోల వినేవారే లేరు. అవతల మంత్రిగారు వచ్చేసారు అని ఒకటే మాట. ఇంకేం చెయ్యి లేక అలాగే సభకు వెళ్ళారు. అక్కడ వైరైటీగా బహుమతితోపాటూ భారతదేశమంతా ఫ్రీగా చుట్టి రావటానికి అనుమతిని అదనంగా అందించారు. ఇక ఆ దంపతులు సంతోషం వరదలై ఆ వరదలోనే ఇంటికి ఎలాగో కొట్టుకువచ్చారు.

***

పది రోజులలో ప్రయాణానికి సిద్ధమయ్యారు. మొదట జమ్మూ వెళ్ళి వైష్ణవమాతను చూడాలనుకొని రిజర్వేషన్ చేయించుకున్నారు ఫ్రీగా. ట్రాఫిక్ వాళ్ళు వాళ్ళని ఫ్రీగా వదల లేదు. వాళ్ళు ఆ బారినుంచి బయటపడి ప్లాట్‌ఫారమ్ మీదకు వచ్చేటప్పటికి రైలు చివరి పెట్టె దాటుతోంది.

ఇక అది చూడలేనట్లు చేతిలో ఎర్ర రుమాలు ఊపుతూ, బానపొట్టను ఊగిస్తూ అతి ప్రయాసతో అరుస్తూ పరుగెట్టాడు చిద్విలాసం. ఆయన అవస్థ కన్నా అతని చేతిలోని ఎర్ర చేతి రుమాలు చూసి ఎరుపు చూస్తే ఎర్రజెండా చూపే ఆయన మనసు వెంటనే పచ్చజెండాను లోపలికి లాగి ఎర్రజెండాని చూపింది అప్రయత్నంగానే అంటే రెడ్ సిగ్నెల్ పడింది. రైలు ఆగిపోయింది.

కారణం తెలుసుకుందామని చిద్విలాసం వైపు వస్తున్న గార్డు చేతిలో 'సెల్' మ్రోగింది. విషయం అర్థమయింది. వెంటనే ఆయన పరుగెత్తుకొని వచ్చి చిద్విలాసం చేతులకు దండం పెట్టాడు.

"మీరు ఎంత గొప్పవారు? ఈరోజు రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణికులందరి ప్రాణాలూ కాపాడిన ఘనత మీదే! ఇదే స్పీడులో రైలు వెళితే అయిదు నిముషాలలో ఘోర ప్రమాదం జరిగేది. ఎవరో దుండగులు పట్టాలు కాసేసారని ఇప్పుడే మెసేజ్ వచ్చింది.''

నాకేం తెలియదని చెప్పబోయేలోపే విషయం ఆ నోట ఆ నోట పాకి రైలులో ప్రయాణికులంతా వచ్చి ఒకరి తర్వాత ఒకరు ఆ జంటను ఆకాశానికి ఎత్తేసారు. ఆ విషయం తెలిసే అతను ఎర్ర రుమాలు ఊపుతూ రైలు ఆపటానికి ప్రయత్నించాడని వారి ఊహ. అదృష్టం అంటే అదే మరి.

★